సాక్షి
అనంతపురం

శనివారం । 30 । డిసెంబర్ । 2023



ఉన్నత చదువులకు ఊతం

జగనన్న విద్యా దీవెన పథకం పేదల ఉన్నత చదువులకు ఊతమిస్తోందని ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ అన్నారు.

8లో



టమాట కిలో రూ.16

కక్కలపల్లి మండీలో శుక్రవారం కిలో టమాట గరిష్ట ధర రూ.16 పలికింది. కనిష్టం రూ.6, సరాసరి రూ.12 ప్రకారం క్రయ విక్రయాలు జరిగాయి.

గరిష్టం/కనిష్టం
33.2°/ 14.7°

జిల్లా అంతటా శుక్రవారం ఉష్ణోగ్రతలు స్థిరంగా నమోదయ్యాయి. ఉదయం చలి తీవ్రత పెరిగింది. ఆగ్నేయం దిశగా గాలులు గంటకు 4 నుంచి 6 కిలోమీటర్ల వేగంతో వీచాయి.



జై జగన్.. నినదిస్తున్న కార్యకర్తలు



అనంతపురంలో సామాజిక సాధికార బస్సుయాత్రలో మాట్లాడుతున్న మాజీ మంత్రి పేర్ని నాని, చిత్రంలో డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, మంత్రి ఉషశ్రీచరణ్, ఎమ్మెల్యే అనంత, ప్రభుత్వ సలహాదారు జూపూడి, గిరిజమ్మ, పైలా

సాధికార సంబరం



జగనన్నా... మా అండ నీవేనన్నా

నవరత్నాల పథకాలు, రాజకీయ, నామినేటెడ్ పదవుల్లో లబ్ధి పొందిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు సాధికార సింహనాదం చేశాయి. ఉన్నత చదువులను పేదింటి పిల్లల దరిచేరుస్తూ.. అవ్వాతాతలను మనవడిలా వెంట ఉండి నడిపిస్తూ వారికి పింఛన్లతో సామాజిక భద్రత కల్పిస్తూ, అక్కచెల్లెమ్మల ఆర్థిక సాధికారతకు ఊతమిస్తూ ముందుకు సాగుతున్న జగనన్ననే మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకుందామని పిలుపునిచ్చాయి.

‘అనంత’లో సామాజిక సాధికార యాత్రకు భారీ జనం

- ప్రతిధ్వనించిన జగన్నినాదం

అనంతపురం/అనంతపురం కార్పొరేషన్: సామాజిక సాధికార యాత్ర సంబరం అంబరమంటింది. బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు సీఎం వైఎస్ జగన్ చేసిన మంచిని వివరించి, వారిలో చైతన్యం నింపే లక్ష్యంతో వైఎస్సార్‌సీపీ చేపట్టిన సామాజిక సాధికార బస్సు యాత్ర శుక్రవారం అనంతపురంలో విజయవంతమైంది. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో ఆర్అండ్‌బీ అతిథి గృహం నుంచి యాత్ర ప్రారంభమైంది. ఈ సందర్భంగా ముఖ్య అతిథి డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉషశ్రీచరణ్, రాష్ట్ర ప్రభుత్వ సామాజిక న్యాయ సలహాదారులు జూపూడి ప్రభాకర్‌రావుతో పాటు ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్యే అనంత తదితరులు గీతా మందిరం సమీపంలో ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించి, పాతూరు మార్కెట్ గాంధీ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన సభా స్థలికి బయలుదేరారు. సప్తగిరి సర్కిల్‌లో ముఖ్య అతిథులకు పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో క్రేన్ సహాయంతో గజమాల వేయించి స్వాగతించారు. దారి పొడవునా మహిళలు, చిన్నారులు పూల వర్షం కురిపించారు. అమ్మవారిశాల వద్ద ఆర్యవైశ్య సంఘం నాయకులు ప్రజాప్రతినిధులకు పూలమాల వేసి స్వాగతం పలకగా.. వైఎస్సార్‌సీపీ నాయకులు బండి శ్రీకాంత్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చారు. సభా వేదికపై ముఖ్య అతిథులతో పాటు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు తదితరులు ఆసీనులయ్యారు. కార్యక్రమంలో జెడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్‌రెడ్డి, వాసంతి సాహిత్య, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, అహుడా చైర్మన్ మహాలక్ష్మి శ్రీనివాస్, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, టీటీడీ బోర్డు సభ్యులు అశ్వత్థ నాయక్, వక్ఫ్‌బోర్డు జిల్లా చైర్మన్ కాగజ్‌ఘర్ రిజ్వాన్, ఏడీసీసీ బ్యాంకు చైర్‌పర్సన్ లిఖిత, పార్టీ అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి, సైఫుల్లాబేగ్, ఎగ్గుల శ్రీనివాసులు, కొర్రపాడు హుస్సేన్‌పీరా, సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు, మహిళా విభాగం జిల్లా ఉపాధ్యక్షురాలు రాధా యాదవ్, నగర అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

భారీ బైక్ ర్యాలీ

కార్పొరేటర్ సాకే చంద్రశేఖర్, వైఎస్సార్‌సీపీ యువజన నాయకుడు అనంత లిఖిత్‌రెడ్డి ఆధ్వర్యంలో బస్సు యాత్రకు మద్దతుగా అంబేడ్కర్ విగ్రహం నుంచి బహిరంగ సభ స్థలి వరకు భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అలాగే బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్ ఆధ్వర్యంలో వివిధ కులసంఘాల నాయకులు ర్యాలీగా బహిరంగ సభకు విచ్చేశారు.

ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

సభ ప్రారంభానికి ముందు సాంస్కృతిక విభాగం జోనల్ ఇన్‌చార్జ్ రిలాక్స్ నాగరాజు బృందం నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.




అనంతపురంలోని పాతూరు గాంధీ విగ్రహం వద్ద నిర్వహించిన సభలో పాల్గొన్న అశేష జనవాహినిలో ఒక భాగం





అనంతపురంలో సామాజిక సాధికార బస్సు యాత్ర.. సభకు భారీగా తరలివచ్చిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రజలు

రూ.800 కోట్లతో ‘అనంత’ అభివృద్ధి



నాలుగున్నరేళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో అనంతపురం నియోజకవర్గంలో వివిధ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిదారులకు రూ.2వేల కోట్లు వారి బ్యాంకు ఖాతాలకు జమ చేశామని ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. అందులో సింహ భాగం బడుగు, బలహీన వర్గాల వారికే దక్కిందన్నారు. సంక్షేమం అంటే ఉచిత పథకం కాదని, లబ్ధిదారుల కుటుంబాలు మారడంతో పాటు వారి పిల్లల తలరాత మారాలన్న దార్శనికుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. నగరంలో రూ.800 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. అంబేడ్కర్ కోరుకున్న సామాజిక సాధికారతను సీఎం జగన్ నిజం చేసి చూపారన్నారు.

సామాజిక సాధికారతకు నిదర్శనం



సామాజిక సాధికారత కోసం వెనుకబడిన కులాలకు పెద్ద పదవులు ఇచ్చిన ఘనత సీఎం వైఎస్ జగన్‌దేనని ఎంపీ తలారి రంగయ్య అన్నారు. వేదికపై ఉన్న ఉన్నత పదవులు అలంకరించిన బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ప్రతినిధులమైన తామే ఇందుకు నిదర్శనమన్నారు. జగనన్నకు అధికారం రావడంతోనే బడుగులకు సాధికారత, కుల, మత, పార్టీలకు అతీతంగా అర్హులకు సంక్షేమ ఫలాలు అందాయన్నారు. ‘నాడు–నేడు’ కింద ప్రభుత్వ పాఠశాలలు, ఆస్పత్రులు ఏవిధంగా బాగుపడ్డాయో మన కళ్ల ముందు కనిపిస్తున్నాయన్నారు. ఇంగ్లిష్ మీడియం ప్రవేశపెట్టి పేద పిల్లలు ప్రపంచ స్థాయిలో పోటీపడేలా తీర్చిదిద్దుతున్నారన్నారు.

జగన్‌ను మళ్లీ సీఎం చేసుకుందాం



బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల అభ్యున్నతికి కృషి చేసిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోసారి సీఎం చేసుకోవాలని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య పిలుపునిచ్చారు. బడుగులకు స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాధికారం కల్పించి గుండెల్లో పెట్టుకుని చూసుకున్నారన్నారు. టీడీపీకి బీసీల గురించి మాట్లాడే అర్హత లేదన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం టీడీపీ చేసే ప్రయత్నాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు.

క్లుప్తంగా

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత



పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఇసుక ట్రాక్టర్లు

తాడిపత్రి: మండలంలోని గంగాదేవిపల్లి సమీపంలో అక్రమంగా విక్రయించేందుకు సిద్ధంగా నిల్వ చేసిన 112.5 టన్నుల ఇసుక డంప్‌తో పాటు, అక్రమంగా ఇసుకను తరలిస్తున్న 5 ట్రాక్టర్లను విజిలెన్స్, తాడిపత్రి సెబ్ అధికారులు సంయుక్తంగా సీజ్ చేశారు. అందిన ముందస్తు సమాచారంతో ఆయా శాఖల అధికారులు శుక్రవారం తెల్లవారుజామున తనిఖీలు చేపట్టారు. గంగాదేవిపల్లి సమీపంలోని పెన్నానది నుంచి ఇసుకను అక్రమంగా కొందరు ట్రాక్టర్ల ద్వారా ఇతర ప్రాంతాలకు రవాణా చేస్తూ సొమ్ము చేసుకుంటున్నట్లు గుర్తించి కేసు నమోదుకు తాడిపత్రి రూరల్ పోలీసులకు సిఫారసు చేశారు. సీజ్ చేసిన వాహనాలను పోలీసులకు అప్పగించారు.

అప్రెంటిస్ షిప్‌కు అభ్యర్థుల ఎంపిక

అనంతపురం సెంట్రల్: ఐటీఐ పూర్తి చేసిన అభ్యర్థులను ఈ విద్యా సంవత్సరానికిగాను ఏపీఎస్‌ఆర్టీసీలో అప్రెంటిస్ షిప్‌కు ఎంపిక చేశారు. ఈ మేరకు కర్నూలులోని ఆర్టీసీ జోనల్ శిక్షణా కళాశాల ప్రిన్సిపాల్ నజీర్ అహమ్మద్ శుక్రవారం ఓ ప్రకటన విడుదల చేశారు. డీజిల్ మెకానికల్ విభాగానికి సంబంధించి 94, 162, 48, 76, 22, 6, 204, 26, 57, 278, 9, 119, 269, 124, 161, 194, 167, 10, 159, 120, 251, 20, 164, 131, 275, 196, 274, 97, 231, 265, 80, 223, 264, 103, 198, 56, 218, 230, 128, 115, 166, 122, 95 సీరియల్ నంబర్లు కల వారు అర్హులు. అలాగే మోటార్ మెకానిక్ విభాగంలో 21, 7, ఎలక్ట్రీషియన్ విభాగంలో 59, 86, 166, 30, వెల్డర్ విభాగంలో 14 సీరియల్ నంబర్ గల అభ్యర్థులు ఎంపికయ్యారు. వీరు ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు 3 సెట్ల జిరాక్స్ ప్రతులతో జనవరి 6న ఉదయం 9 గంటలకు కర్నూలులోని శిక్షణా కళాశాలకు చేరుకోవాలి. పూర్తి వివరాలకు ఆయా డిపోల పరిధిలోని ఇన్‌చార్జ్‌లను సంప్రదించవచ్చు.

ఉన్నత చదువులకు ఊతం

- పేదలకు వరం ..విద్యాదీవెన పథకం
- జిల్లాలో 34 వేల మంది విద్యార్థులకు లబ్ధి
- 31 వేల మంది తల్లుల ఖాతాల్లోకి రూ.24.23 కోట్లు



విద్యాదీవెన్ మెగా చెక్కు విడుదల చేస్తున్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ చైర్‌పర్సన్ గిరిజమ్మ

అనంతపురం అర్బన్: 'పేదల తలరాతను మార్చేది చదువు ఒక్కటే అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గుర్తించి.. విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారు. ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ, ఇంజినీరింగ్, మెడిసిన్ తదితర పెద్ద చదువులు చదవాలన్న సమున్నత లక్ష్యంతో 'జగనన్న విద్యా దీవెన' ప్రవేశ పెట్టారు. పేద విద్యార్థులకు విద్యా దీవెన పథకం గొప్ప వరం' అని ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు. పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో నిర్వహించిన సభలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ పాల్గొని విద్యా దీవెన పథకం కింద జూలై–సెప్టెంబర్ త్రైమాసికానికి సంబంధించి ఫీజు రీయింబర్స్‌మెంట్ మొత్తాన్ని కంప్యూటర్ బటన్ నొక్కి విద్యార్థులు, తల్లుల జాయింట్ ఖాతాలకు జమ చేశారు. అనంతపురం కలెక్టరేట్ నుంచి ఇన్‌చార్జ్ కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్‌తో పాటు ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మంజుల, డీసీసీబీ చైర్‌పర్సన్ లిఖిత, గ్రంథాలయ సంస్థ చైర్‌పర్సన్ ఎల్ఎం ఉమాదేవి, సీడబ్ల్యూసీ చైర్‌పర్సన్ మేడా రామలక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జ్ కలెక్టర్, జెడ్పీ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పేదరికం కారణంగా విద్యార్థులకు ఉన్నత విద్య దూరం, భారం కాకూడదనే ఉద్దేశంతో విద్యాదీవెన పథకం ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను జగన్ సర్కార్ అమలు చేస్తోందన్నారు. పథకం కింద జిల్లాలో 34,373 మంది విద్యార్థులకు లబ్ధి చేకూరిందన్నారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద రూ.24.23 కోట్లను 31,748 మంది తల్లుల ఖాతాల్లోకి ప్రభుత్వం జమ చేసిందన్నారు. పథకం ద్వారా ఎస్సీ విద్యార్థులు 8,126 మందికి రూ.5.96 కోట్లు, ఎస్టీ విద్యార్థులు 1,437 మందికి రూ.93లక్షలు, బీసీ విద్యార్థులు 15,943 మందికి రూ.10.37 కోట్లు, కాపు విద్యార్థులు 1,738 మందికి రూ.1.31 కోట్లు, ఈబీసీ విద్యార్థులు 4,102 మందికి రూ.3,68 కోట్లు, ముస్లిం మైనారిటీ విద్యార్థులు 2,945 మందికి రూ.1.94 కోట్లు, క్రిస్టియన్ మైనారిటీ విద్యార్థులు 82 మందికి రూ.5 లక్షలు లబ్ధి చేకూరిందన్నారు. అనంతరం విద్యాదీవెన మెగా చెక్కును విడుదల చేశారు. కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మధుసూదన్‌రావు, గిరిజన సంక్షేమ అధికారి అన్నాదొర, బీసీ సంక్షేమాధికారి కుష్బూ కొఠారి, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యాదీవెనతో ఉన్నత విద్య



మా నాన్న ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తూ మమ్మల్ని చదివిస్తున్నారు. మాలాంటి పేద వారికి విద్యాదీవెన పథకం ద్వారా ప్రభుత్వం సహాయం అందించడం చాలా సంతోషంగా ఉంది. ఉన్నత విద్య అభ్యసించేందుకు అవకాశం కల్పిస్తున్న ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి కృతజ్ఞతలు.

– రాళ్లపల్లి శివప్రసాద్, బీటెక్ సెకండియర్, జేఎన్‌టీయూ

సీఎంకు రుణపడి ఉంటాం



మాది వ్యవసాయ కుటుంబం. మానాన్న ఎంతో కష్టపడి మమ్మల్ని చదివిస్తున్నారు. ఆర్థికంగా వెనుకబడిన మాలాంటి వారు ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ సంకల్పం చాలా గొప్పది. విద్యాదీవెన ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ అందిస్తున్న ముఖ్యమంతికి రుణపడి ఉంటాం.

– సి.ఆదర్శ్, బీటెక్ సెకండియర్, జేఎన్‌టీయూ

ఇద్దరు విద్యార్థుల దుర్మరణం

- కేసేపల్లిలో ఘోర ప్రమాదం
- ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న లారీ
- మరో ఇద్దరికి తీవ్ర గాయాలు



గౌతమ్ (ఫైల్)



విష్ణు (ఫైల్)

నార్పల: మండలంలోని కేసేపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. ద్విచక్ర వాహనంపై వెళుతున్న విద్యార్థులను లారీ ఢీకొన్న ఘటనలో ఇద్దరు దుర్మరణం పాలయ్యారు. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు... నార్పలలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గౌతమ్, విష్ణు, అభిషేక్; రాజకుళ్లాయప్ప పదో తరగతి చదువుతున్నారు. ఈ క్రమంలో శుక్రవారం ఉదయం వీరు నలుగురూ ఒకే ద్విచక్ర వాహనంపై కేసేపల్లికి ట్యూషన్‌కు హాజరయ్యేందుకు బయలుదేరారు. కేసేపల్లి సమీపంలోకి చేరుకుంటుండగా నాయనపల్లి క్రాస్ వైపు నుంచి వేగంగా దూసుకొచ్చిన లారీ ఢీకొంది. ఘటనలో నార్పలకు చెందిన కుమ్మర నారాయణ స్వామి కుమారుడు గౌతమ్ (16), బొందలవాడకు చెందిన విష్ణు (16) అక్కడికక్కడే మృతి చెందారు. తీవ్రంగా గాయపడిన అభిషేక్, రాజకుళ్లాయప్పను స్థానికులు వెంటనే 108 అంబులెన్స్ ద్వారా అనంతపురంలోని సర్వజనాస్పత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు సంఘటనా స్థలానికి చేరుకుని రోదించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఘటనపై ఎస్ఐ రాజశేఖరరెడ్డి కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

దరఖాస్తులకు పక్కాగా పరిష్కారం

- సీఈఓకు తెలిపిన ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్



వీసీలో పాల్గొన్న ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్

అనంతపురం అర్బన్: ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా అందిన ప్రతి దరఖాస్తుకూ నిర్ణీత గడువులోపు నాణ్యమైన పరిష్కారం చూపుతున్నట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి (సీఈఓ) ముఖేష్‌కుమార్ మీనాకు ఇన్‌చార్జ్ కలెక్టర్ కేతన్‌గార్గ్ తెలిపారు. ఓటరు జాబితా సవరణ, దరఖాస్తుల పరిష్కారం, తదితర అంశాలపై సీఈఓ శుక్రవారం విజయవాడలోని ఎన్నికల ప్రధాన కార్యాలయం నుంచి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్‌లో సమీక్షించారు. కలెక్టరేట్ నుంచి ఇన్‌చార్జి కలెక్టర్ కేతన్‌గార్గ్‌తో పాటు డీఆర్ఓ గాయత్రీదేవి పాల్గొన్నారు. ఓటరుగా నమోదు, ఓటు తొలగింపు దరఖాస్తులను అత్యంత పారదర్శకంగా పరిశీలిస్తున్నట్లు కేతన్ గార్గ్ వివరించారు. ప్రధానంగా ఓట్ల తొలగింపు దరఖాస్తులను సూక్ష్మస్థాయి పరిశీలన చేస్తున్నామన్నారు. ఫారం–6, 7, 8 కు సంబంధించి 175 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, వీటికి సంబంధించి సాంకేతిక సమస్య ఉండడంతో ఎన్నికల కమిషన్‌కు రిపోర్ట్ చేసినట్లు పేర్కొన్నారు. 10కి మించి ఓట్లు ఉన్నట్లుగా అందిన క్లయిమ్‌లలో 108 పెండింగ్ ఉన్నాయని, వీటిని మూడు రోజుల్లోపు పరిష్కరిస్తామన్నారు. జిల్లాలో ఖాళీగా ఉన్న రెండు ఈఆర్ఓ, ఐదు ఏఈఆర్ఓ స్థానాలకు అధికారుల నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఎన్నికల నిర్వహణకు అవసరమైన పీఓ, ఏపీఓ, ఓపీఓలను గుర్తిస్తామన్నారు. సమావేశంలో ఆర్‌డీఓలు గ్రంధి వెంకటేష్, శ్రీనివాసులురెడ్డి, రాణిసుస్మిత, డిప్యూటీ కలెక్టర్లు సుధారాణి, వెంకటేశ్వర్లు, కరుణకుమారి, తహసీల్దారు శ్రీధర్‌మూర్తి, ఎన్నికల సెల్ తహసీల్దారు భాస్కర్, డీటీ కనకరాజు, ఎన్నికల డీటీలు పాల్గొన్నారు.

జగనన్నను మరోసారి సీఎం చేసుకుందాం



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, చిత్రంలో ఎమ్మెల్యే అనంత, జూపూడి, పైలా, గిరిజమ్మ, తదితరులు

- డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా

అనంతపురం/అనంతపురం కార్పొరేషన్: దేశానికి స్వాతంత్య్రం సిద్ధించిన 76 ఏళ్లలో నినాదంగా మాత్రమే ఉన్న సామాజిక సాధికారతను చేతల్లో చూపించిన వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిగా చేసుకుందామని డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురంలోని ఆర్అండ్‌బీ అతిథిగృహంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. గతంలో అన్ని రాజకీయ పార్టీలు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలను ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాయన్నారు. సీఎం జగన్ మాత్రమే వారిని రాజ్యాధికారం వైపు నడిపిస్తున్నారన్నారు. విద్య లేని కారణంతోనే వెనుకబాటుకు గురవుతున్నారని భావించిన సీఎం జగన్ అమ్మఒడి, నాడు–నేడు, విద్యా దీవెన, వసతి దీవెన, విద్యా కానుక, జగనన్న గోరుముద్ద తదితర పథకాలతో విద్యారంగంలో సమూల మార్పులు తీసుకువచ్చారన్నారు. ఆర్థిక సాధికారతలో భాగంగా నవరత్నాల రూపంలో వివిధ పథకాల ద్వారా రూ.2,45,000 కోట్లను పేదల ఖాతాల్లో జమచేశారన్నారు. ఇందులో సింహ భాగం రూ.1,90,000 కోట్లు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు అందించారన్నారు. బడుగులకు 50 శాతం రిజర్వేషన్, నామినేటెడ్ పదవుల్లో 50 శాతం కేటాయించారన్నారు. మంత్రి వర్గంలోని 25 మందిలో 17 మంది బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు ఉన్నారని గుర్తు చేశారు.

దుష్ప్రచారం తగదు

జగనన్న ప్రజలకు చేస్తున్న మంచిని కొన్ని చానళ్లు పనిగట్టుకుని విష ప్రచారం చేస్తున్నాయని అంజాద్‌బాషా మండిపడ్డారు. ఈ నేపథ్యంలో వాస్తవాలను తెలియజేయాలనే ఉద్దేశంతో సామాజిక సాధికార బస్సు యాత్ర చేపట్టామన్నారు. ఈ యాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా అణగారిన వర్గాలన్నీ జగనన్న వైపే ఉన్నాయన్నారు. వైఎస్సార్ సీపీని మరోసారి అధికారంలోకి తీసుకురావాలనే కొన్ని మార్పులు చేస్తున్నారన్నారు.

ఉద్యోగులు సంతోషంగా ఉన్నారు

- మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు

రాష్ట్రంలో ఉద్యోగులు సంతృప్తిగా, సంతోషంగా ఉన్నారని మాజీ ఎమ్మెల్సీ జూపూడి ప్రభాకర్ రావు అన్నారు. ఉద్యోగులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నారంటూ చంద్రబాబు అండ్ కో చేస్తున్న అబద్ధపు ప్రచారాన్ని ఆపాలన్నారు. రాష్ట్రంలో సచివాలయ వ్యవస్థ, ఏపీపీఎస్సీ ద్వారా మూడున్నర లక్షల మందికి ఉద్యోగాలను ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. అదే చంద్రబాబు తన హయాంలో ఉద్యోగులను వేధించారని గుర్తు చేశారు. వైఎస్సార్ సీపీ సీట్లు మార్పితే చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌కు ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. గతంలో ఓడిపోతానని తెలిసి చంద్రబాబు చంద్రగిరి నుంచి కుప్పం రాలేదా అని ప్రశ్నించారు. విలేకరుల సమావేశంలో అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ, మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, పార్టీ జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, ఉర్దూ అకాడమీ చైర్మన్ నదీం అహమ్మద్, రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న పాల్గొన్నారు.

కర్ణాటకలో ఎద్దులపల్లి వాసి మృతి



మృతుడు శ్రీరాములు

పామిడి: మండలంలోని ఎద్దులపల్లి నివాసి మంగల శ్రీరాములు (58) కర్ణాటకలోని చేళ్లగురికి ఎర్రితాత స్వామి ఆలయం వద్ద శుక్రవారం మృతిచెందారు. క్షౌర వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న ఆయన కొన్నేళ్లుగా ఎర్రితాత స్వామి ఆలయం వద్దనే నివాసముంటున్నారు. ఆయన భార్య లలిత, ఇద్దరు పిల్లలు ప్రస్తుతం గుంతకల్లులో నివాసముంటున్నారు. ఆయన మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

మార్చి 18 నుంచి ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షలు

- 30 నుంచి ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

అనంతపురం ఎడ్యుకేషన్: సార్వత్రిక విద్యా పీఠం (ఏపీ ఓపెన్ స్కూల్) ద్వారా పదో తరగతి, ఇంటర్ పరీక్షలు 2024 మార్చి 18 నుంచి 27 వరకు జరుగుతాయి. ఇందుకు సంబంధించిన షెడ్యూలును డీఈఓ నాగరాజు, ప్రభుత్వ పరీక్షల అసిస్టెంట్ కమిషనర్ గోవిందనాయక్ శుక్రవారం వెల్లడించారు. రోజూ మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలు ఉంటాయని పేర్కొన్నారు. ఇంటర్ విద్యార్థులకు మార్చి 30 నుంచి ఏప్రిల్ 3 వరకు ప్రాక్టికల్ పరీక్షలు రోజూ రెండుపూటలా ఉంటాయని తెలిపారు. పరీక్ష ఫీజు అపరాధ రుసుం లేకుండా జనవరి 5 నుంచి 19 వరకు చెల్లించవచ్చన్నారు. ఒక సబ్జెక్టుకు రూ. 25 అపరాధ రుసుంతో 2024 జనవరి 20 నుంచి 27 వరకు, రూ. 50 అపరాధ రుసుంతో జనవరి 28 నుంచి ఫిబ్రవరి 3 వరకు, తత్కాల్ పదో తరగతికి రూ.500, ఇంటర్‌కు రూ.వెయ్యి అదనంగా ఫిబ్రవరి 4 నుంచి 9 వరకు చెల్లించవచ్చని వివరించారు. పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులు ఏపీ ఆన్‌లైన్/మీసేవ కేంద్రాల ద్వారా ఫీజు చెల్లించవచ్చని పేర్కొన్నారు. ఏవైనా సందేహాలు ఉంటే సమీపంలోని స్టడీ సెంటర్ల కోఆర్డినేటర్లను, ఓపెన్ స్కూల్ జిల్లా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

అనంత వాసికి అత్యున్నత గౌరవం



బిసాటి భరత్

అనంతపురం కల్చరల్: గతంలో అనేక సందర్భాలలో అనంత ఖ్యాతిని చాటుతూ జాతీయ వేదికలపై రాణించిన జిల్లాకు చెందిన బిసాటి భరత్ మరో జాతీయ అత్యున్నత పురస్కారానికి ఎంపికయ్యారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతి సందర్భంగా మహారాష్ట్రలోని నాసిక్‌లో జరిగే 27వ జాతీయ యువజనోత్సవాల్లో ప్రధాని మోదీ చేతుల మీదుగా అవార్డునందుకోనున్నారు. ఈ మేరకు భారత ప్రభుత్వం తరపున యువజన వ్యవహారాల శాఖ సమాచారాన్ని వెలువరించింది. పుట్లూరు మండలం కందికాపులకు చెందిన ఆదినారాయణ, చంద్రికాదేవి దంపతుల కుమారుడు భరత్ పుట్టింది నిరుపేద కుటుంబమే అయినా స్వీయ ప్రతిభతో రాణించి ఎస్కేయూ, ఇందిరాగాంధీ యూనివర్సిటీలలో రెండు పోస్టు గ్రాడ్యుయేషన్లు పూర్తి చేశారు. 2014 నుంచి ప్రగతి పథం యూత్ అసోసియేషన్ స్థాపించి నెహ్రూ యువకేంద్రం ద్వారా అనేక కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొంటూ వచ్చారు. మై గవర్నమెంట్ జాతీయ ప్రచారకర్తగా ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక సంక్షేమ పథకాలపై గ్రామీణులకు అవగాహన కల్పిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన రాష్ట్రపతి చేతుల మీదుగా ఎన్ఎస్ఎస్ అవార్డుతో పాటు మరెన్నో జాతీయ అవార్డులను, రివార్డులను అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయనను నెహ్రూ యువకేంద్ర డీడీఓ శ్రీనివాసులు, సాహిత్య భారతి గౌరవాధ్యక్షుడు డాక్టర్ పతికి రమేష్ నారాయణ, డాక్టర్ ఉమర్ ఆలీషా సాహితీ సమితి అధ్యక్షుడు పండిట్ రియాజుద్దీన్ అభినందించారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి బలవన్మరణం



మృతురాలు శంకరమ్మ



ఫరీద్ (ఫైల్)

కణేకల్లు/కళ్యాణదుర్గం రూరల్: జిల్లాలోని వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరు బలవన్మరణానికి పాల్పడ్డారు. పోలీసులు తెలిపిన మేరకు.. కణేకల్లు మండలం కె.కొత్తపల్లికి చెందిన కురుబ శంకరమ్మ (42), నాగేంద్ర దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నారు. తల్లి లింగమ్మతో కలసి వ్యవసాయ పనులతో జీవనం సాగిస్తున్నారు. పదేళ్లుగా తలనొప్పితో బాధపడుతున్న శంకరమ్మకు కుటుంబసభ్యులు పలు ఆస్పత్రుల్లో చికిత్స చేయించారు. అయినా నయం కాలేదు. ఈ క్రమంలోనే ఇటీవల తలనొప్పి తీవ్రం కావడంతో జీవితంపై విరక్తి పెంచుకున్న ఆమె శుక్రవారం ఉదయం ఇద్దరు కొడుకులతో కలసి భర్త పొలం పనులకు వెళ్లిన సమయంలో ఇంట్లోనే ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఆరుబయట పాత్రలు కడిగి లోపలకు తీసుకువచ్చిన అత్త లింగమ్మ అప్పటికే విగతజీవిగా ఉరికి వేలాడుతున్న కోడలిని చూసి కేకలు వేసి చుట్టు పక్కల వారిని అప్రమత్తం చేసింది. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడకు చేరుకుని పరిశీలించి, కేసు నమోదు చేశారు.

- కళ్యాణదుర్గం పట్టణ పరిధిలోని మారెంపల్లి నివాసి ఫరీద్ (32) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నాడు. ఫరీద్, అతని భార్య షర్మిల ఇద్దరూ స్థానిక ఓ ప్రైవేట్ స్కూల్‌లో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారు. ఈ క్రమంలో కుటుంబంలో ఆర్థిక సమస్యలు తీవ్రం కావడంతో శుక్రవారం సాయంత్రం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫరీద్ ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. ఆలస్యంగా గమనించిన కుటుంబసభ్యులు వెంటనే స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు అప్పటికే ఆయన మృతి చెందినట్లు నిర్ధారించారు. కాగా, మృతుడికి ఆరేళ్ల వయసున్న కుమార్తెతో పాటు ఐదేళ్ల వయసున్న కుమారుడు ఉన్నారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టారు.

'అప్పా'కు నలుగురు అదనపు ఎస్పీలు

అనంతపురం క్రైం: పదోన్నతిపై నలుగురు డీఎస్పీలు అనంతపురంలోని ఆంధ్రప్రదేశ్ పోలీస్ అకాడమీ (అప్పా)కు రానున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. అదనపు ఎస్పీలుగా పదోన్నతి పొందిన వారిలో అనంతపురం పీటీసీలో డీఎస్పీగా పనిచేస్తున్న ఎ.మల్లికార్జున వర్మ, 14వ బెటాలియన్‌కు చెందిన ఏపీఎస్పీ అనంతపురం డీఎస్పీ డీవీ రమణమూర్తి, ఈస్ట్ గోదావరి జిల్లా దిశ డీఎస్పీ కె.తిరుమల రావు, ఏలూరు సెబ్ డీఎస్పీ ఎం.రమేష్‌రెడ్డి ఉన్నారు. వీరు అదనపు ఎస్పీలుగా అప్పాలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

ఇద్దరికి జైలు

కదిరి అర్బన్: హత్యాయత్నం కేసులో ఇద్దరికి జైలు శిక్ష విధిస్తూ అసిస్టెంట్ సెషన్స్ జడ్జి జయలక్ష్మి శుక్రవారం తీర్పు ఇచ్చారు. సీఐ సూర్యనారాయణ తెలిపిన మేరకు.. కదిరి మండలం చిప్పలమడుగు నివాసి పఠాన్ ఇబ్రహీంఖాన్ బోరు పైపులు చోరీ చేశాడన్న నెపంతో అదే గ్రామానికి చెందిన శంకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డి, లక్ష్మీనరసమ్మ 2018, జూలై 4న దాడి చేశారు. ఘటనలో ఇబ్రహీంఖాన్‌తో పాటు ఆతనికి మద్దతు పలికిన నారాయణ గాయపడ్డారు. బాధితుల ఫిర్యాదు మేరకు అదే రోజు కదిరి రూరల్ పోలీసులు హత్యాయత్నం కింద కేసు నమోదు చేశారు. ఈ కేసు విచారించిన జడ్జి జయలక్ష్మి శుక్రవారం తుదితీర్పు చెప్పారు. శంకర్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డిలను ముద్దాయిలుగా పేర్కొంటూ నాలుగేళ్ల జైలు శిక్ష, రూ.20 వేల జరిమానా విధించారు.

డ్యాన్స్‌తో ఆకట్టుకున్న డీఐజీ



పుట్టపర్తి టౌన్: శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ ముగింపు కార్యక్రమం శుక్రవారం అట్టహాసంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డీఐజీ అమ్మిరెడ్డి, శ్రీసత్యసాయి జిల్లా ఎస్పీ మాధవరెడ్డి హాజరై, గౌరవ వందనం స్వీకరించారు. పలు క్రీడల్లో డీఐజీ ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో శుక్రవారం రాత్రి నిర్వహించిన క్యాంప్‌ఫైర్ కార్యక్రమంలో తన హోదాను మరిచి ఉద్యోగుల్లో డీఐజీ ఒక్కటిగా కలిసిపోయారు. అందరితో కలసి సరదాగా నృత్యం చేస్తూ ఉత్సాహ పరిచారు.

300 సపోట చెట్ల దగ్ధం

గార్లదిన్నె: మండలంలోని కేశవాపురంలో శుక్రవారం అగ్ని ప్రమాదం చోటు చేసుకుని 300 సపోట చెట్లు దగ్ధమయ్యాయి. గ్రామానికి చెందిన అన్నదమ్ములు రామచంద్ర, రమేష్ ఉపాధి హామీ పథకం కింద తమకున్న మెట్ట భూమిలో సపోట సాగు చేపట్టారు. శుక్రవారం ఉదయం గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు రాజేయడంతో మంటలు చెలరేగి 300 సపోట చెట్లతో పాటు డ్రిప్ పరికరాలు కాలి బూడిదయ్యాయి. దీంతో రూ.3 లక్షల మేర నష్టం వాటిల్లినట్లు బాధితులు వాపోయారు.

క్రీడలతో మానసికోల్లాసం



పోలీసు క్రీడలు ప్రారంభిస్తున్న ఎస్పీ అన్బురాజన్



కబడ్డీలో తలపడిన డీఏఆర్, తాడిపత్రి సబ్ డివిజన్ జట్లు

- జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్

అనంతపురం క్రైం: యాంత్రికంగా సాగిపోయే పోలీసుల దైనందిన జీవితాల్లో క్రీడలు మానసికంగా, శారీరకంగా ఎంతో ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ అన్నారు. జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో జరిగే జిల్లా పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ –2023 శుక్రవారం అనంతపురంలోని పోలీసు పరేడ్ మైదానంలో ఆయన ప్రారంభించారు. జిల్లాలోని అన్ని సబ్‌డివిజన్లు, అన్ని విభాగాలు కలిపి మొత్తం 7 బృందాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ... ఒత్తిడితో కూడిన విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బందికి ఈ క్రీడలు ఎంతో ఊరటనిస్తాయన్నారు. సిబ్బంది ఆరోగ్యానికి ఈ క్రీడలు కొలమానం కావాలన్నారు.

ఉత్కంఠగా క్రీడాపోటీలు

పోలీసు క్రీడా పోటీలు ఎంతో ఉత్కంఠగా సాగాయి. పురుషుల విభాగంలో 800 మీటర్ల పరుగు, 4x4 రిలే, జావెలిన్ త్రో, హైజంప్, కబడ్డీ, హ్యాండ్ బాల్, మహిళల విభాగంలో జావెలిన్ త్రో, కబడ్డీ, 50 మీటర్ల పరుగు, మ్యూజికల్ చైర్ ఆటలు నిర్వహించారు. ఏడు బృందాలతో పాటు జిల్లా పోలీసు కార్యాలయ మినిస్టీరియల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. విజేతలకు క్రీడల ముగింపు రోజున ఎస్పీ అన్బురాజన్ చేతుల మీదుగా బహుమతులు, జ్ఞాపికలు ప్రదానం చేయనున్నారు. కార్యక్రమంలో త్రీటౌన్ సీఐ ధరణీకిషోర్, ఆర్ఐలు హరికృష్ణ, రాముడు, డీపీఓ ఏఓ శంకర్, బీ సెక్షన్ సూపరింటెండెంట్ సావిత్రమ్మ, ఎస్ఐ సుధాకర్‌యాదవ్, ఆర్ఎస్ఐలు రమేష్‌నాయక్, బాలాజీనాయక్, మగ్బూల్, ప్రవీణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ గోపీకృష్ణ, జిల్లా పోలీసు అధికారుల సంఘం సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్‌పాల్, శ్రీనివాసులనాయుడు, శివప్రసాద్, రమణ, సరోజ తదితరులు పాల్గొన్నారు.

యాడికి కానిస్టేబుల్‌కు ఏజీఎల్ అవార్డు



పోస్టల్ ద్వారా అందిన అవార్డును చూపుతున్న విష్ణుభగవాన్

యాడికి: వివిధ రంగాలలో అంకిత భావంతో పనిచేస్తున్న వ్యక్తులకు ఏటా అంతర్జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా అందజేస్తున్న అడ్వాన్స్ గ్రోత్ లర్నింగ్ (ఏజీఎల్) ఎక్స్‌లెన్స్ అవార్డు ఈ ఏడాది యాడికి పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్ విష్ణుభగవాన్‌కు దక్కింది. పురాతన నాణేల సేకరణలో ఆయనకు అవార్డు దక్కినట్లు ఎస్ఐ గురు ప్రసాదరెడ్డి తెలిపారు. ఈ ఏడాది రాయలచెరువులోని జెడ్పీ హెచ్ఎస్‌లో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా ఆయన ప్రాచీన పురాతన నాణేల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ అంశాన్ని పరిశీలించిన ఆస్ట్రేలియాలోని సిడ్నీ హిస్టారికల్ గ్రూప్ సంస్థకు చెందిన జూన్‌విలియన్ ఏజీఎల్–2023 అవార్డును పోస్టల్ ద్వారా శుక్రవారం ఆయనకు అందజేసింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విష్ణుభగవాన్‌ను ఎస్ఐ గురుప్రసాదరెడ్డి అభినందించారు. కాగా, పురాతన నాణేల సేకరణలో గతంలో అంతర్జాతీయ స్థాయిలో మూడు, జాతీయ స్థాయిలో 7 సార్లు ఆయన అవార్డులు అందుకోవడం గమనార్హం.

క్లుప్తంగా

ఉత్సాహంగా 'ఆడుదాం.. ఆంధ్రా'



షటిల్ ఆడుతున్న క్రీడాకారులు

ఆత్మకూరు: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు ఉత్సాహంగా కొనసాగుతున్నాయి. మండలంలోని సచివాలయ పరిధిలో క్రీడలు కొనసాగుతున్నట్లు ఎంపీడీఓ రఘునాథ్ తెలిపారు. చాలాచోట్ల ఖోఖో, కబడ్డీ, షటిల్ తదితర క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. చాలా మంది ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొనేందుకు ముందుకొస్తున్నారని తెలిపారు.

ఉద్యోగాలకు 88 మంది ఎంపిక

అనంతపురం రూరల్: స్థానిక పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో స్టార్‌హెల్త్ అలాయిడ్ ఇన్సూరెన్స్ సంస్థ ఆధ్వర్యంలో సపోర్ట్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలకు ప్రాంగణ నియామకాలు శుక్రవారం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బండి రమేష్ బాబు మాట్లాడుతూ 2023, 2024లలో బీటెక్ పూర్తి చేసిన విద్యార్థులు 88 మంది ఎంపికయ్యారన్నారు. చైర్మన్ పల్లె కిషోర్, శ్రీకాంత్ రెడ్డి, డీన్ సంతోష్ రెడ్డి, ప్లేస్‌మెంట్ అధికారి భానుకిరణ్ విద్యార్థులను అభినందించారు.

రైతుల కోసమే సహకార సంఘాలు

అనంతపురం అగ్రికల్చర్: గ్రామస్థాయిలో రైతుల అభివృద్ధి కోసమే ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు (పీఏసీఎస్‌లు) సమర్థవంతమైన సేవలు అందిస్తున్నాయని జిల్లా కేంద్ర సహకార బ్యాంకు (డీసీసీబీ) అసిస్టెంట్ మేనేజర్ అనిత తెలిపారు. శుక్రవారం రూరల్ మండలం చియ్యేడు సహకార సంఘం కార్యాలయంలో ఆర్థిక అక్షరాస్యత అంశంపై జరిగిన కార్యక్రమంలో అనిత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బ్యాంకింగ్ వ్యవహారాలు, రుణాలు, డిపాజిట్లు, ఘర్ ఘర్ కేసీసీ అంశంపై తెలియజేశారు. సహకార బ్యాంకులు అందిస్తున్న సేవలు రైతులు, ఇతరత్రా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు ఎం.శివారెడ్డి, సీఈవో జి.శంకరరెడ్డి, డీసీ కంబగిరి పాల్గొన్నారు.

విద్యార్థినికి 'అమ్మ' చేయూత



భువనేశ్వరికి ఆర్థిక చేయూత అందిస్తున్న తరిమెల రమణారెడ్డి

అనంతపురం కల్చరల్: నగరానికి చెందిన పరమేశ్వరరెడ్డి ఏటీఎం వాహన డ్రైవర్‌గా పని చేస్తూ, చాలీచాలని వేతనంతో అష్టకష్టాలు పడి కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు.. కూతురును ఉన్నత చదువులు చదివించాలనుకున్నాడు.. అయితే ఆర్థిక పరిస్థితి అడ్డొచ్చింది.. చదువు కొనసాగించలేక, ఇంటి వద్ద ఖాళీగా ఉంచలేక సతమతమవుతున్నాడు.. 'అమ్మ' సంస్థ అధ్యక్షుడు తరిమెల రమణారెడ్డి విషయం తెలుసుకొని ఆ కుటుంబానికి చేయూతనందించాడు. భువనేశ్వరి పాఠశాల ఫీజుల మొత్తం రూ.25 వేలు చెల్లించడమే కాకుండా, రూ.10 వేలు విలువ చేసే నూతన వస్త్రాలు కొనిచ్చాడు. పదోతరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలని, ఇంటర్మీడియట్ చదువుకు అయ్యే ఖర్చు మొత్తం తానే భరిస్తానని రమణారెడ్డి ఆ కుటుంబానికి హామీ ఇచ్చారు.



పాతూరు తాడిపత్రి బస్టాండ్‌లో జరిగిన సామాజిక సాధికార బస్సుయాత్రకు హాజరైన జనసందోహం



సభకు హాజరైన కార్పొరేటర్లు, మహిళలు



డిప్యూటీ సీఎం అంజాద్‌బాషా, ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డిని గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం

నగరం.. జన సాగరం

- సామాజిక సాధికార బస్సు యాత్రకు జన నీరాజనం
- పోటెత్తిన పాతూరు వీధులు

అనంతపురం/అనంతపురం కార్పొరేషన్: నగరంలోని పాతూరు చెన్నకేశవ స్వామి దేవాలయం సమీపంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన 'సామాజిక సాధికార బస్సుయాత్ర' జన సాగరాన్ని తలపించింది. అనంతపురం నియోజకవర్గం అర్బన్ ప్రాంతంలోని 50 డివిజన్ల నుంచి, అనంతపురం రూరల్, నారాయణపురం, రుద్రంపేట, రాజీవ్ కాలనీ ప్రాంతాల నుంచి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి ఆదేశాలతో మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, జేసీఎస్ కన్వీనర్ చింతా సోమశేఖర్ రెడ్డి, అనుబంధ సంఘాల అధ్యక్షులు ఉమ్మడి మదన్‌మోహన్ రెడ్డి, శ్రీదేవి, సైపుల్లాబేగ్, ఎగ్గుల శ్రీనివాసులు, ఆర్టీసీ జోనల్ చైర్‌పర్సన్ మాల్యవంతం మంజుల, జేసీఎస్ కన్వీనర్లు ఆలమూరు శ్రీనివాస్ రెడ్డి, చింతకుంట మధు, క్లస్టర్ అధ్యక్షులు పీవీ రమణారెడ్డి, ఓబిరెడ్డి, మధు, జగదీష్, హుస్సేన్, వైఎస్సార్ సీపీ నాయకులు కృష్ణమూర్తి, కార్పొరేటర్లు, తదితరుల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల నుంచి ప్రజలు తరలివచ్చారు.

జనంతో నిండిన వీధులు..

బస్సుయాత్ర జరిగే సమయంలో అంబేడ్కర్ విగ్రహం నుంచి సప్తగిరి సర్కిల్, సూర్యానగర్ సర్కిల్, పాతూరు వీధులు జనసంద్రంతో నిండిపోయాయి. బడుగు, బలహీన వర్గాల మహిళలకు ప్రభుత్వం చేస్తున్న మేలును గుర్తు చేసుకొని బస్సు యాత్రకు సంఘీభావంగా ప్రజాప్రతినిధులకు పూలమాల వేసి, స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ ఫయాజ్, మాజీ మేయర్ రాగే పరుశురాం, పార్టీ జిల్లా కార్యదర్శి రాధ, మైనార్టీ విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి ఖాజా పీరా, మార్కెట్‌యార్డు డైరెక్టర్ శోభారాణి, నాయకులు పెన్నోబులేసు, నార్పల సత్యనారాయణ రెడ్డి, చిత్రా వెంకటేశ్, సీపీ వీరన్న, గౌస్‌బేగ్, పామిడి వీరాంజనేయులు, ఖాజా, బలరాం, అనిల్‌కుమార్ గౌడ్, మిద్దె నగేష్, శ్రీనివాసులు, చందన, సుజాతరెడ్డి, భారతి, అనిత, అంజలి, దేవి, శోభాబాయి, తదితరులు పాల్గొన్నారు.



జనవాహిని మధ్య కొనసాగుతున్న బస్సుయాత్ర



యువత సందడి



సభకు హాజరైన మహిళలు



సీఎం వైఎస్ జగన్ చిత్ర పటాలతో మహిళలు



బైక్ ర్యాలీలో అనంత చంద్రారెడ్డి, అనంత నిఖిల్‌రెడ్డి, సాకే చంద్ర తదితరులు



వేషధారణలో కార్యకర్త



కులసంఘాల నేతలతో కలిసి ర్యాలీగా వస్తున్న పార్టీ బీసీ సెల్ జోనల్ ఇన్‌చార్జ్ రమేష్‌గౌడ్



సాధికారతపై కళా ప్రదర్శన



నృత్యం చేస్తున్న మహిళలు

పారిశుధ్యం మెరుగునకు ప్రత్యామ్నాయ చర్యలు



అనంతపురం కార్పొరేషన్: నగరంలో పారిశుధ్యం మెరుగునకు నగరపాలక సంస్థ అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్యదర్శి సంగం శ్రీనివాసులు ప్రధాన రోడ్లలో పేరుకుపోయిన చెత్తను తొలగించేలా చర్యలు తీసుకున్నారు. ఈ నెల 26 నుంచి నగరపాలక సంస్థలోని పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు నిరవధిక సమ్మెలోకి వెళ్లిన విషయం విదితమే. ఈ క్రమంలో నగరపాలక సంస్థ అధికారులు ప్రైవేట్ ట్రాక్టర్ల ద్వారా చెత్తను తరలించేలా చర్యలు తీసుకున్నారు.

విధులకు ఆటంకం: నగరపాలక సంస్థలో పారిశుధ్య, ఇంజినీరింగ్ కార్మికులు వెయ్యి మంది వరకు ఉన్నారు. రెగ్యులర్ కార్మికులు 140 మంది ఉన్నారు. రెగ్యులర్ కార్మికులు విధుల్లో పాల్గొంటుంటే వారు విధులకు వెళ్లకుండా కార్మికులు అడ్డుకుంటున్నారు. శుక్రవారం రాంనగర్‌లో ఓ ట్రాక్టర్‌కు కొందరు కార్మికులు గాలి తీసేశారు. కోవిడ్ కేసులు అధికమవుతున్న తరుణంలో ప్రజారోగ్యం మెరుగునకు చేపడుతున్న చర్యలను అడ్డుకోవడం పలు విమర్శలకు దారి తీస్తోంది.

ప్రాణాలు ఫణంగా పెట్టి ప్రజాసేవ



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరిన కనగానపల్లి మండల నాయకులు

- ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

ఆత్మకూరు: ప్రజల కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పని చేశా.. ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకున్నా.. ఎన్నికలు సమీపిస్తున్నాయని పరిటాల సునీత మళ్లీ అపద్ధపు హామీలతో ప్రజల్లోకి వస్తున్నారు.. అలాంటి వారిని నమ్మొద్దు అని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తెలియజేశారు. సీఎం జగనన్న వచ్చే నెల 1వ తేదీ నుంచి పింఛన్ రూ.3 వేలకు పెంచారని, ఈ కార్యక్రమాన్ని పండుగలా నిర్వహిద్దామని తెలిపారు. శుక్రవారం ఆత్మకూరులో వైఎస్సార్‌సీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు.

ప్రజాధనం దుర్వినియోగం చేసింది టీడీపీనే..

ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో అభివృద్ధి చేశామని చెప్పుకునే దమ్ము మాకు ఉందని ప్రకాష్‌రెడ్డి తెలిపారు. ప్రజాధనం అంతా దుర్వినియోగం చేసింది టీడీపీనే అని విమర్శించారు. 20 ఎకరాలు ఉన్న పరిటాల సునీతకు రెండువేల ఎకరాలు ఎలా వచ్చాయని ప్రశ్నించారు. నియోజకవర్గ వ్యాప్తంగా 17 వేల ఇళ్లకు పైగా ఇచ్చామన్నారు. 45 కిలో మీటర్ల మేర కాలువ తవ్వి పేరూరు డ్యాంకు నీరు తీసుకొచ్చి, రైతులకు అందించామన్నారు. కరోనా సమయంలో రూ.2 కోట్లతో ఆక్సిజన్ సిలండర్లు అందించామన్నారు. నెల రోజుల్లో తరగకుంట రోడ్డు పూర్తి చేస్తామన్నారు. పీఏబీఆర్ కాలువ నుంచి రూ.36 కోట్లతో 21 కిలోమీటర్లు పైపులైన్ పనులను జనవరిలో ప్రారంభిస్తామన్నారు. హంద్రీ నీవా కాలువ పనుల్లో రూ.9 కోట్లతో చేయాల్సిన పనులు రూ.90 కోట్లకు పెంచారని, రూ.200 కోట్ల పనులను రూ.850 కోట్లకు పెంచుకొని దోచుకున్నారన్నారు. అనంతరం అంగన్‌వాడీ కార్యకర్తలు డిమాండ్లపై ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు.

బాధితులకు పరామర్శ : ఆత్మకూరుకు చెందిన విశ్రాంత బ్యాంకు మేనేజర్ వేణుగోపాల్‌రెడ్డి, పంపనూరులో మల్లికార్జున మల్లికార్జున, పంపనూరు తండాలో మాజీ సర్పంచ్ బాలానాయక్ కుటుంబాలను ఎమ్మెల్యే పరామర్శించారు.

మోసం చేయడంలో చంద్రబాబు దిట్ట

రాప్తాడు: నమ్మించి మోసం చేయడంలో చంద్రబాబు నాయుడు దిట్ట అని, 2014 ఎన్నికల సమయంలో అనేక హామీలిచ్చి అధికారంలోకొచ్చాక నెరవేర్చలేదు.. అలాంటి వ్యక్తి మాటలు ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ నమ్మొద్దని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం వద్ద ప్రజా ప్రతినిధులు, పార్టీ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, నాయకులతో సమావేశం నిర్వహించారు. తోపుదుర్తి రిజర్వాయర్ పూర్తయితే రాప్తాడు మండలంలో 19 వేల ఎకరాలు సాగులోకి వస్తాయన్నారు. నాలుగేళ్లలో మండలంలో అన్ని చెరువులకూ తాగు, సాగు నీరు అందించామన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక..

కనగానపల్లి మండలంలోని చంద్రాచెర్లకు చెందిన పలువురు టీడీపీ నాయకులు పెద్ద సంఖ్యలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సమక్షంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. శుక్రవారం రాప్తాడులో జరిగిన సమావేశం అనంతరం ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీ నాయకులు వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. రాయపాటి గంగన్న, నాగులప్ప, చిన్న నరసింహులు, గురుకాని సుబ్బమ్మ, బండి నారాయణ స్వామి, రామపాటి రాజగోపాల్, అక్కులప్ప, బొగినేని వారాదప్ప వైఎస్సార్‌సీపీలో చేరారు. కార్యక్రమంలో గొర్రెలు, మేకల సంఘం జిల్లా అధ్యక్షుడు పసుపుల నరసింహ గౌడ్, వైఎస్సార్ సీపీ కన్వీనర్ జూటూరు శేఖర్, మండల ఎన్నికల ఇన్‌చార్జ్ చిట్రెడ్డి సత్యనారాయణ రెడ్డి, బీసీ సెల్ నాయకుడు పసుపుల ఆది పాల్గొన్నారు.

బ్రహ్మాండమైన అభివృద్ధి చేశాం

రాప్తాడురూరల్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అండతో అనంతపురం రూరల్ మండలంలో బ్రహ్మాండమైన అభివృద్ధి చేశామని ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పార్టీ మండల కన్వీనర్లు, జెడ్పీటీసీ సభ్యుడు, ఎంపీపీ, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు, ఇతర ముఖ్య నాయకులతో శుక్రవారం అనంతపురం రూరల్ మండలం కళ్యాణదుర్గం రోడ్డులోని రజాక్ ఫంక్షన్ హాలులో సమావేశం ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధితో పాటు పేదల సంక్షేమం కోసం వివిధ పథకాలను తీసుకొచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేశారన్నారు. వచ్చే ఎన్నికల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తల ఎత్తుకొని ప్రజల వద్దకు వెళ్లి ఓట్లు అడగొచ్చన్నారు. సమావేశంలో ఎంపీపీ గుజ్జల వరలక్ష్మి, జెడ్పీటీసీ సభ్యుడు జూటూరు చంద్రకుమార్, వైస్ ఎంపీపీ కృష్ణారెడ్డి, బీసీ సెల్ రాష్ట్ర కార్యదర్శి ధనుంజయయాదవ్, మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మన్లు నాగేశ్వరరెడ్డి, గోపాల్‌రెడ్డి, పార్టీ మండల కన్వీనర్లు కె.రాధమ్మ, దుగుమర్రి గోవిందరెడ్డి, జేసీఎస్ మండల కన్వీనర్ జయచంద్రారెడ్డి, యూత్ కన్వీనర్లు కిరణ్‌కుమార్‌రెడ్డి, తాడిపత్రి శీనా తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

25 మందికి వలంటీర్లుగా అవకాశం

అనంతపురం కార్పొరేషన్: నగరంలోని వివిధ డివిజన్లలో ప్రజలకు సేవలందించేందుకు కొత్తగా 25 మంది వలంటీర్లను నగరపాలక సంస్థ అధికారులు తీసుకోనున్నారు. అందుకు సంబంధించి కమిషనర్ భాగ్యలక్ష్మి ఉత్తర్వులు జారీ చేశారు. కొంత కాలంగా వివిధ డివిజన్లలో వలంటీర్ల కొరత ఉంది. నూతనంగా ఎంపిక చేసిన వారిలో ప్రజలకు మరింత మెరుగైన సేవలందించేలా నగరపాలక సంస్థ చర్యలు తీసుకోనుంది.

జనవరి 1 నుంచి సంస్కృత శిక్షణ

అనంతపురం కల్చరల్: టీటీడీ కల్యాణ మంటపం హిందూ ధర్మప్రచార పరిషత్తు కార్యాలయంలో జనవరి 1 నుంచి 10వ తేదీ వరకు సంస్కృత శిక్షణ శిబిరం నిర్వహిస్తున్నట్లు ఏపీ సంస్కృత భారతీ జిల్లా కార్యదర్శి డాక్టర్ కె.కాశీవిశ్వేశ్వర శర్మ ఓ ప్రకటనలో తెలిపారు. వివరాలకు సెల్: 9440361342, 9491509690 లో సంప్రదించాలన్నారు.

'చైతన్య'లో ఘనంగా స్పోర్ట్స్‌మీట్



జ్యోతి వెలిగించి క్రీడలను ప్రారంభిస్తున్న ఏజీఎం సుబ్బారెడ్డి, సీఐ ప్రతాపరెడ్డి తదితరులు

అనంతపురం ఎడ్యుకేషన్: స్థానిక కమ్మభవన్ సమీపంలోని శ్రీ చైతన్య సీ–ఎం బ్యాచ్ స్కూల్‌లో స్పోర్ట్స్ మీట్ శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా చైతన్య విద్యాసంస్థల ఏజీఎం సుబ్బారెడ్డి, నాలుగో పట్టణ సీఐ ప్రతాపరెడ్డి, ఎస్‌ఐ చంద్రశేఖర్ హాజరై, క్రీడా పతాకాన్ని ఆవిష్కరించారు. క్రీడా జ్యోతిని వెలిగించి వేడుకలను ప్రారంభించారు. ప్రిన్సిపల్ విశ్వనాథ్, కోర్డినేటర్ రాధాకృష్ణ నాయుడు, డీన్లు శ్రీనివాస్, రిషి, సతీష్, పీఈటీ రవిరాజ్ పాల్గొన్నారు.

కార్గో వస్తువుల వేలం

అనంతపురం సెంట్రల్: ఏపీఎస్‌ఆర్టీసీ కార్గోలో వినియోగదారులు తీసుకెళ్లని వస్తువులకు శుక్రవారం బహిరంగ వేలం నిర్వహించారు. అకౌంట్ ఆఫీసర్ లక్ష్మీదేవి, అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ కమర్షియల్ మోతిలాల్ డీఎంఈ కొండయ్య, ఎస్‌ఐ శ్రీనివాసులు ప్రజల సమక్షంలో వేలం నిర్వహించారు. 36 రకాల పార్సిళ్లకు రూ.46,700 ఆదాయం వచ్చినట్లు అధికారులు తెలిపారు.

బేకరీల్లో తనిఖీలు

అనంతపురం క్రైం: నగరంలోని పలు బేకరీల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు శుక్రవారం తనిఖీ చేశారు. స్వీట్ల తయారీ ప్యాకింగ్‌లపై ధర ముద్రించకపోవడంతో అధికారులు జరిమానా విధించారు. స్వీట్ల ప్యాకింగ్‌పైన చిరునామా, కస్టమర్ కేర్ నంబరు లాంటి నిబంధనలను పాటించాల్సిందేనని అధికారులు సూచించారు. మొత్తం ఎనిమిది బేకరీల్లో తనిఖీలు చేసిన అధికారులు..రూ.65 వేలు జరిమానా విధించారు. తనిఖీల్లో ఫణీంద్రరెడ్డి, వాసుప్రకాష్, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు.

డ్రగ్స్, మద్యం జోలికి వెళ్లొద్దు

అనంతపురం కార్పొరేషన్: యువత డ్రగ్స్, మద్యం జోలికి వెళ్లకుండా, వారిలో చైతన్యం కగించేలా ఐడియల్ యూత్ మూవ్‌మెంట్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని మేయర్ వసీం పేర్కొన్నారు. శుక్రవారం మేయర్ క్యాంపు కార్యాలయంలో ఐడియల్ యూత్ ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వ్యతిరేక ఉద్యమానికి సంబంధించిన పోస్టర్లను మేయర్ ఆవిష్కరించారు. ఈ నెల 31న రాత్రి మద్యం సేవించి బైక్ రైడింగ్ చేపట్టి ప్రమాదాలు కొనితెచ్చుకోవద్దని యువతకు మేయర్ పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఐవైఎం నగరాధ్యక్షుడు ఫిరోజ్, సభ్యులు రహంతుల్లా, చాంద్, అన్సర్, పాల్గొన్నారు.

నేడు భగవాన్ రమణ మహర్షి జయంతి

అనంతపురం కల్చరల్: స్థానిక మొదటిరోడ్డు శ్రీకాశీవిశ్వేశ్వరాలయంలో భగవాన్ రమణ మహర్షి జయంతి వేడుకలు శనివారం జరగనున్నట్లు నిర్వాహకులు పాలసముద్రం నాగరాజరావు ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటలకు కార్యక్రమం జరుగుతుందన్నారు.

దక్షిణభారత సైన్స్‌ఫేర్‌కు నాలుగు ప్రాజెక్టుల ఎంపిక



అవార్డు అందుకుంటున్న విద్యార్థి

అనంతపురం ఎడ్యుకేషన్: జిల్లాకు చెందిన నాలుగు ప్రాజెక్టులు దక్షిణ భారత సైన్స్‌ఫేర్‌కు ఎంపికయ్యాయి. రెండు రోజులుగా వైఎస్సార్ కడప నగరంలోని సెయింట్ జోసెఫ్ స్కూల్‌లో రాష్ట్ర స్థాయి విజ్ఞా వైజ్ఞానిక ప్రదర్శన జరిగింది. ఇందులో విద్యార్థి విభాగం నుంచి రెండు ప్రాజెక్టులు, గ్రూపు విభాగం నుంచి ఒకటి, ఉపాధ్యాయ విభాగం నుంచి ఒక ప్రాజెక్టు ఎంపికయ్యింది. వీరిని డీఈఓ నాగరాజు, జిల్లా సైన్స్ అధికారి బాలమురళీకృష్ణ అభినందించారు. రాష్ట్ర స్థాయిలో పాల్గొన్న తొమ్మిది ప్రాజెక్టుల్లో నాలుగు సౌత్ ఇండియా స్థాయికి ఎంపిక కావడం విశేషం. విద్యార్థి విభాగంలో అనూహ్య రెడ్డి 9వ తరగతి జెడ్పీహెచ్‌ఎస్ పుట్లూరు, హేమసాగర్, 9 వ తరగతి, జెడ్పీహెచ్‌ఎస్ కసాపురం, గ్రూపు విభాగంలో బిన్నీ–మహేంద్ర రెడ్డి జెడ్పీహెచ్‌ఎస్ గుత్తి పోర్ట్, టీచర్ విభాగంలో మహమ్మద్ రఫీ, జెడ్పీహెచ్‌ఎస్ కరుట్లపల్లి ప్రాజెక్టులు ఎంపికైన వాటిలో ఉన్నాయి.